ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Date: - 26/02/2014

# సామాన్యుడికి మెరుగైన సేవలందాలి



జ్యోతిప్రజ్వలన చేస్తున్న డా.డద్వాల్

**నిజాంపేట:** భారత జాతీయ సముద్ర జలాల సమాచార సేవల కేంద్రం (ఇన్‌కాయిస్) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ మెరుగైన సేవలు అందించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. నగర శివారులోని సంస్థ ఆవరణలో ఈ కేంద్రం ద్వారా సేవలందుకుంటున్న వినియోగదారులతో ముఖాముఖీని మంగళవారం ఏర్పాటు చేశారు. దీనికి పలువురు మత్స్యకారులతో పాటు షిప్పింగ్ పరిశ్రమ నిర్వాహకులు, నేవీ, కోస్ట్‌గార్డ్, తీరప్రాంత పోలీసు సిబ్బంది, ఓఎన్‌జీసీ పరిశోధనా అధికారులు, విద్యార్థులు హాజరయ్యారు. ఎర్త్ సిస్టమ్ సైన్సెస్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో ఇన్‌కాయిస్ సంస్థ కార్యక్రమాన్ని నిర్వహించింది. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ డా. వి.కె.డద్వాల్ మాట్లాడుతూ సముద్రాల్లోని మత్స్యసంపద సమాచారాన్ని మత్స్యకారులకు సులభమైన పద్ధతుల్లో చేరవేసేందుకు ప్రస్తుత విధానాన్ని మరింత ఆధునికీకరించాల్సిన అవసరం ఉందన్నారు. చెన్నైలోని ఎం.ఎస్. స్వామినాథన్ రిసర్చ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. కె.అజయ్ కె పరిడా మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా, మత్స్యకారులు నేటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం మత్స్యసంపద నిక్షేపాలపై రూపొందించిన ప్రత్యేక గ్రంథాన్ని ఆవిష్కరించారు. కోస్ట్‌గార్డ్ కమాండర్ డీఐజీ ఎం.ఎ.తల్వా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెడ్ డా. శ్రీనివాస్ పప్పుల, రిలయన్స్ ఫౌండేషన్ సీఈఓ జగన్నాథకుమార్, ఇన్‌కాయిస్ డైరెక్టర్ డా. షనాయ్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.